RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 336 - పేజీలు : 8- వెల : రూ : 3- శుక్రవారం 26 , ఏప్రిల్ 2024

## హై లైట్స్



### సీఎం జగన్ సమక్షంలో చేరిన సీనియర్ నేత..

అమరావతి – వాస్తవ తెలంగాణ :కడపలో టీడీపీకి మరో షాక్ తగిలింది. తెలుగు దేశం పార్టీ సీనియర్ కడపలో టీడీపీకి మరో షాక్ తగిలింది. తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో కూటమిలో సీట్ల సర్దుబాటులో భంగపడ్డ నేతలందరూ టీడీపీ, జనసేనను వీడి సీఎం జగన్ పార్టీలో చేరారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో దాదాపు 220పై చిలుకు నాయకులు కూటమి పార్టీల నుంచి వైసీపీలోకి చేరారు. ఇదే సీన్ గురువారం పులివెందులలో చోటు చేసుకుంది. నామినేషన్ వేయడానికి వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే, కడప జిల్లాలో కీలక నేత వీరశివారెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్?లో సంక్షేమ పథకాల్ని సీఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్నారన్నారు. ఆ సంక్షేమ పథకాల్ని చూసి, సీఎం జగన్ చేసే మంచిపనికి ఆకర్షితుడినయ్యానన్నారు. అందుకే ఈరోజు సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరానన్నారు.ఇప్పటి వరకు సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. వైఎస్సార్‌సీపీ తన సేవల్ని ఎలా ఉపయోగించుకున్నా తప్పకుండా నా బాధ్యతలను విధేయతతో నిర్వహిస్తానన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు వల్ల ఏపీకి ప్రయోజనం లేదని విమర్శించారు. ఉమ్మడి కడప జిల్లాలో టీడీపీకి ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. ఏపీలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే గత నెలలో టీడీపీ సీనియర్ నేత సతీష్ రెడ్డి కూడా వైసీపీలో చేరారు. వైఎస్ఆర్ ఉన్నప్పటి నుంచి సతీష్ రెడ్డికి, వైఎస్ కుటుంబానికి రాజకీయ వైరం కొనసాగుతూనే ఉండేది. గతంలో రెండు సార్లు పులివెందులలో సీఎం జగన్?కు ప్రత్యర్థిగా టీడీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా సతీష్ రెడ్డి బరిలో నిలిచేవారు. ఇంతటి సీనియర్ నేతలు టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### త్వరలో విడుదలకానున్న 'దోస్త్' నోటిఫికేషన్..




మే మొదటి వారంలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గానూవివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్–తెలంగాణ (దోస్త్ 2024) షెడ్యూల్ త్వరలో విడుదలకానుంది. దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మే మొదటి వారంలో ప్రారంభం కానుంది. ఇంటర్‌మీడియట్ ఫలితాలు ఏప్రిల్ 24 వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు దోస్త్ నోటిఫికేషన్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. గత డిగ్రీ ఏడాది కాలేజీల్లో..

అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



# దేశంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర..

## బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం– వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. %బీజేపీ%కి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు.అగ్గిపెట్టె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని



అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

# షర్మిల, సునీత వారితో చేతులు కలపడం దుర్మార్గం

## పులివెందులలో సీఎం జగన్ భావోద్వేగం.



కడప –వాస్తవ తెలంగాణ : వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం జగన్ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం పులివెందుల పర్యటనకు వెళ్లిన ఆయన.. బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం నేరుగా మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీసుకు వెళ్లారు. అక్కడ పులివెందుల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు జగన్. ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.సీఎం జగన్ పర్యటన సందర్భంగా పులివెందుల జై జగన్ నినాదాలతో మార్మోగిపోయింది. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ.. పులివెందుల నా ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు అండ్ కో కుట్రలను జగన్ ఎండగట్టారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన చిన్నాన్న వివేకాను చంపిన వాళ్లెవరో ప్రజలకు తెలుసని, అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. దివంగత వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వారితో తన చెల్లెమ్మలు చేతులు కలపడం దుర్మార్గమని, ప్రజలు ఈ చెడిపోయిన రాజకీయాల్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ పులివెందుల తనకు అండగా నిలిచిందని, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కలను త్వరలోనే సాకారం చేస్తానని చెప్పారు.

# ఏపీలో రౌడియిజం పెరిగిపోయింది



## జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్

అమరా వాస్తవ తెలంగాణ : ఏపీలో రౌడియిజం పెరిగిపోయిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆరోపించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి నల్లా కిరణ్‌కుమార్‌రెడ్డి చంద్రబాబుతో కలిసి ఉమ్మడి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. యువత తలుచుకుంటే మార్పు సాధ్యమవుతుంది. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. ఇసుకను మాఫియా వల్ల అన్నమయ్య డ్యామ్ ప్రమాదంలో ఉందని , డ్యామ్‌లో ఇసుక తోడేయడం వల్ల 39 మంది చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు.మంత్రి పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిలను ఘోరంగా ఓడించాలని పిలుపునిచ్చారు. అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్న వైఎస్ జగన్ క్లాస్‌రూం గురించి మాట్లాడే హక్కు లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రాజంపేట ప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భవిష్యత్ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తామని, ప్రజలంతా భయపడి ఉండకుండా ధైర్యంగా బయటకు వచ్చి

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన నామినేషన్ల పర్వం..



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :ఏపీ, తెలంగాణలో నామినేషన్ల పర్వం ముగిసింది. చివరి రోజు కావడంతో అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్రు కూడా పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. అనుచరులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్లు వేశారు. ఇక రేపటినుంచి నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈనెల 29 వరకు నామినేషన్లు విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 175 అసెంబ్లీ స్థానాలకు 3,300లకు పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. 25 పార్లమెంట్ స్థానాలకు 600మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇటు తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు 600ల మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలైన నామినేషన్లను రేపటినుంచి పరిశీలించనున్నారు. ఈసీ రూల్స్‌కి అనుగణంగా అభ్యర్థులు నామినేషన్లను పూర్తి చేశారా లేదా అన్నది క్లియర్‌గా పరిశీలించనున్నారు. ఒకవేళ తేడా వస్తే ఆ నామినేషన్‌ను తిరస్కరిస్తారు. మరోవైపు ఈనెల 29 వరకు నామినేషన్లను విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంది. వచ్చే నెల 13న ఏపీలో అసెంబ్లీ, ఎంపీ.. తెలంగాణలో ఎంపీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే కంటోన్మెంట్ ఉప ఎన్నిక పోలింగ్ కూడా అదే రోజు జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ గా జె. పూజ నియామకం



ఉప్పల్, ఏప్రిల్ 25 ( వాస్తవ తెలంగాణ ): వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా కో-ఆర్డినేటర్ గా జె. పూజ ను నియమిస్తూ నేషనల్ కౌన్సిల్ సెంట్రల్ నేషనల్ అధ్యక్షులు ఫణీ మాధవ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గా నియమితులైన జె. పూజ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా నియమించిన నేషనల్ చైర్మన్ ఫణి మాధవ్, - నేషనల్ సెక్రెటరీ సతీష్ దేవరకొండ, ప్రధాన కార్యదర్శి అరుణ బంగారం లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ పదవినీ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ఉమన్ రైట్స్ బాధ్యతలను విస్తరిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని కృష్ణవేణి తెలిపారు. మహిళల హక్కులకై పోరాటాన్ని సాగిస్తానన్నారు. నేషనల్ కౌన్సిల్ సెక్రెటరీ సతీష్ దేవరకొండ మాట్లాడుతూ ఇండియాలో చాలా ఉంది యాక్టివ్ గా ఉ న్నారని అన్ని రాష్ట్రాల్లో కన్నా తెలంగాణ రాష్ట్రంలో చాలామంది సేవలు అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. త్వరలో రాష్ట్ర ఉమెన్ రైట్స్ సమావేశం జరుగుతుందని సభ్యులకు తెలియజేశారు. ప్రజలకు ఆపదలో ఉన్న వారికి అందుబాటులో ఉంటూ కరప్షన్ లేకుండా ప్రతి ఒక్కరికి మన సహాయాన్ని అందిస్తూ న్యాయంజరిగేలా చూడాలని వరల్డ్ విమెన్ రైట్స్ ప్రతినిధులకు సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ గెలుపు మేడ్చల్ మల్కాజిగిరి అభివృద్ధికి మలుపు







## -కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్

చిలుకా నగర్, ఏప్రిల్ 25( వాస్తవ తెలంగాణ): మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గం లోనీ చిలుకా నగర్ డివిజన్ లో నీ చిల్కనగర్ చౌరస్తా నుండి కార్పొరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు పలే నర్సింగ్ రావు ముఖ్య నాయకులు కార్యకర్తల తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కార్పొరేటర్ , ముఖ్య నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరికి కరపత్రం ఇస్తూ స్థానిక నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ రావు , ప్రధాన కార్యదర్శి కాకొండ జగన్, సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళా సోదరీమణులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్ లో మార్నింగ్ వాకర్స్ తో ప్రచారం నిర్వహించిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







హబ్సిగూడ, ఏప్రిల్ 25 ( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాకర్స్ తో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు గురువారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది వాటి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని చెప్పడం జరిగింది.అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ వెంకటాచారి, సెక్రటరీ సోమిరెడ్డి, వనుల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్,నరేందర్,నవీన్,యాదమ్మ, లక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉద్యమకారులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయండి: ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



చిలుకా నగర్, ఏప్రిల్ 25 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం చిల్కానగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు





# కోరం లేక వాయిదా పడ్డ ఉదయగిరి మండల సర్వసభ సమావేశం



ఉదయగిరి - వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల సాధారణ సాధారణ సర్వ సభ సమావేశం కోరం లేక వాయిదా పడినట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు వాయిదా పడిన ఈ సమావేశం త్వరలో తేదీ ప్రకటించి మండల సమావేశం నిర్వహిస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని మండల శాఖల అధికారులు ఎన్నికల నిబంధనలకు లోబడి పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గోపి ఇమ్రాన్ మండల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రామంతపూర్ డివిజన్ లో రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ల విస్తృత ప్రచారం





రామంతపూర్, ఏప్రిల్ 25 ( వాస్తవ తెలంగాణ ):రామంతపూర్ డివిజన్,నేహ్రూనగర్,బద్ది పోచమ్మ అలయం లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. రామాంతపూర్ డివిజన్ ,నెహ్రూనగర్ ,ఇంద్రానగర్ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది,బస్తీవాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు,వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను అని చెప్పారు. కారు గుర్తుకు ఓటు ఓటు వేసి గెలిపించాలని స్థానికులను కొరారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు,బాబు యాదవ్,పాలకూరి శ్రీకాంత్ గౌడ్ ,మధుసూదన్ రెడ్డి ,జంగయ్య,శ్రీనివాస్ రెడ్డి ,కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా,బొసాని పవన్,తుట్ నరసింహ,డాన్ శ్రీను ,శంకర్ అన్న ,శ్రీకాంత్ గౌడ్ ,ఫయాజ్ ,సాలార్ , సంధ్య ,జానకి,స్వప్నా , రాధమ్మ ,కుర్న లక్ష్మి,మంజుల ,భాగ్య ,సబితా , ఉద్యమకారులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐపీఎల్ టికెట్లు బ్లాక్ లో అమ్మిన హెచ్ సి ఏ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





## -ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో

ఉప్పల్, ఏప్రిల్ 25 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ స్టేడియం ముట్టడి కార్యక్రమం నిర్వహించి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్రావు దిష్టిబొమ్మ దహనం చేసిన దహనం చేశారు. అనంతరం ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రావు క్రికెట్ టికెట్లు బ్లాక్లు అమ్ముకున్నారని ఆయనపై కమిటీపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సాట్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ మాట్లాడుతూ ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్ ను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నదని ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ కు అక్రమంగా అమ్మకాలు చేస్తుందని ఆయన ఆ గ్రహ వ్యక్తం చేశారు.క్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురి చేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాలుగోనారు.

# ఈటల రాజేందర్ గెలుపు కోసం కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్ విస్తృత ప్రచారం





హబ్సిగూడ, ఏప్రిల్ 25( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ లోని రవీంద్రనగర్,కామాక్షిపురం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని కోరుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే అనుభవం గల నాయకుడు ఈటెల రాజేందర్ అని పేర్కొన్నారు. మరోసారి మోడీ ప్రధానమంత్రి కావాలంటే ఈటల రాజేందర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చింతకింది ప్రవీణ్, పుల్లూరి బాస్కర్ ,మహిళా మోర్చా నాయకురాలు గీతా , లక్ష్మి, మహిళా నేతలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలోనే మహిళలకు, కార్యకర్తలకు గౌరవం :

## కోటంరెడ్డి సమక్షంలో పలువురు చేరిక



నెల్లూరు వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన వైసీపి నేతలు, కార్తకర్తలు స్వచ్ఛంధంగా రూరల్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. 20 రోజుల క్రితం వైసీపి కండువా కప్పుకున్న మహిళా నాయకురాలు నల్లగట్ల ప్రభావతి గురువారం తిరిగి టిడిపిలో చేరారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభావతి ఆమె అనుచరులు శారద, మాధవి, విజయ, భవాని, షేక్ కరీమా తదితరులు కోటంరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ పసుపు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. గత పదేళ్లుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నానని, ఇటీవల కొందరి ప్రోద్భలంతో ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపిలో చేరానని ప్రభావతి అన్నారు. అయితే ఆదాల ప్రభాకర్ రెడ్డి వద్ద విలువ, గౌరవం లేదన్నారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో పదేళ్లు పనిచేశానంటే ఆయన మహిళలకు ఇచ్చే గౌరవం, విలువేనని స్పష్టం చేశారు. వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని నల్లగట్ల ప్రభావతి స్పష్టం చేశారు. అలాగే కొత్త వెల్లంటి గ్రామానికి చెందిన గురునాథం పోలయ్య, కట్టా చిన్నబ్బయ్య, వెంకట రమణ, రాజా, నాగరాజు, చిన్న సుబ్బయ్య, పోలా భాస్కర్, షేక్ సుధీర్ బాషా, దినేష్, చిన్ని తదితరులు కూడా వారి మిత్ర బృందాలతో కలిసి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. 25వ డివిజన్ బుజబుజ నెల్లూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మైనార్టీ సెల్ అధ్యక్షురాలు సయ్యద్ నాగూర్ బి వారి అనుచరులతో కలిసి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. శ్రీధర్ రెడ్డి విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు.





## పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఎన్నికల పరిశీలకులకు వివరించిన కలెక్టర్ హరినారాయణన్.

నెల్లూరు, ఏప్రిల్ 24 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. గురువారం స్థానిక ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యయ పరిశీలకులు, సాధారణ పరిశీలకులతో కలెక్టర్, ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలో జరగనున్న ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఓటర్లు 20,59,546 మంది ఉండగా పురుషులు 10,07,444 మంది, 10,51,891 మంది మహిళా ఓటర్లుగా ఉన్నారని వివరించారు. పూర్తిస్థాయి ఓటర్ల వివరాలు కొద్ది రోజులలోవస్తాయన్నారు.. 1444 పోలింగ్ లోకేషన్లు, 2470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 14657మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, వారిని ఎన్నికల విధులకు వినియోగిస్తున్నామని, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, వాలంటీర్లను ఎన్నికల విధుల్లో వినియోగించడం లేదని తెలిపారు. గత ఎన్నికలలో 79శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, టెంటు, తాగునీరు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, ప్రతి పోలింగ్ లోకేషన్‌కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారికి సహాయం కోసం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్‌ను వినియోగిస్తున్నామన్నారు. 85 సంవత్సరాలు దాటిని వృద్ధులకు, దివ్యాంగుల కోసం ప్రతి గ్రామంలో రవాణా సౌకర్యం కోసం ఒక ఆటోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికలలో వివిధ సెక్షన్ల క్రింద 1514 కేసులు పోలీసులు నమోదు చేశారని, 29 లక్షల విలువైన మద్యం, రూ. 1.22 కోట్లు నగదు, ఉచితాలకు ఎంపిక చేసిన రూ. 1.71 కోట్ల విలువైనవి గత ఎన్నికలలో సీజ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. ఇప్పటివరకు 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించామన్నారు. అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణ లో పారదర్శకత కోసం రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామన్నారు. ఇప్పటివరకు 18వేల మంది ఫామ్%-%12 అందజేశారని, ఇతర జిల్లాలో ఓట్లు ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి నెల్లూరులో ఫెసిలిటేషన్ సెంటరు ఏర్పాటు .ఇదే జిల్లాలో ఓటుహక్కు ఉన్నవారికి ఆయా నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నా మ న్నారు. వారందరూ మే నెల 5, 6, 7 తేదీల్లో ఆయా ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటుహక్కు వినియోగించుకోవచ్చునన్నారు. హెూం ఓటర్లుగా 1712మందిని గుర్తించామని, మొదటిదశలో మే 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, రెండవ దశలో 8 నుంచి 10వ తేదీ వరకు ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వెబ్ కాస్టింగ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌లను నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్స్ రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బాధురియా, కరే గౌడ, పోలీస్ అబ్జర్వర్ అశోక్ పి దుదే, ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బైలంగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ ఎస్పీ అరిఫ్ అఫీజ్,డి ఆర్ ఒ లవన్న, ఎస్పీ సౌజన్య, పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగాకిలివేటి సంజీవయ్య నామినేషన్.

సూళ్లూరుపేట అర్బన్ (వాస్తవ తెలంగాణ ప్రతినిధి): సూళ్లూరుపేట టౌన్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి కిలివేటి సంజీవయ్య ఆయన కాన్వాయ్ లో బయలుదేరి టౌన్ మీదగా ర్యాలీగా జన సందేహముతో సూళ్లూరుపేట తాసిల్దారు వారి కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గురువారం ఉదయం తేదీ. 25. 4 .2024 దిన 11 గంటలకు కిలివేటి సంజీవయ్య రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి పేద హృదయంలో ఒక స్థానం సంపాదించుకున్నారు. ఈ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పని పేద ప్రజలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేశారు. మీరు ఏ పార్టీ వారు ఏ నాయకుడికి చెందినవారు ఎందుకు వచ్చినారు అని ఆయన ఏనాడు అడగలేదు. జగన్మోహన్ రెడ్డి దగ్గరికి ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చి మంచిగా మాట్లాడే వారు. అయితే ఆయన ఓడించాలని ఒక ఊరిలో అంటే వాటం బేడు కుప్పం అనే ఒక గ్రామం ఉన్నది. ఆ గ్రామము తెలుగుదేశం పార్టీకి పట్టు ఉన్న గ్రామం మేము వైయస్సార్ చేయూత పథకం కింద ప్రజలకు 18,750 రూపాయలు 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల మహిళలకు నిరుద్యోగ భృతి ఇస్తుంటే దానిని చూచి ఓర్వలేని చంద్రబాబు నాయుడు రాజకీయం చేస్తూ మా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఒక నెలకు 1500 రూపాయలు చొప్పున ఒక సంవత్సరానికి 18000 రూపాయలు ఇస్తామని పేద ప్రజలను మభ్యపెడుతున్నారు. ఈ కార్యక్రమానికి దువ్వూరు బాలచంద్రారెడ్డి గారసూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దెబ్బల శ్రీమంత్ రెడ్డి కలతూరు శేఖర్ రెడ్డి. సులూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురవీధులలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా




ఉదయగిరి ఏప్రిల్ 25 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి పట్టణంలోని మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ గురువారం నిర్వహించారు. గండిపాలెం ప్రాథమిక వైద్యాధికారులు శివ కల్పన, వినీత ఆధ్వర్యంలో పురవీధుల గుండా ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారికే వెంకటసుబ్బయ్య, నౌషద్ బాబు శ్రీనివాసులు ఏఎన్ఎం లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో జన జాతర : ప్రచారం నిర్వహించిన ఆనం, విపిఆర్

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ప్రచార పర్వం గురువారం దద్దరిల్లింది. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డిలకు స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. భారీ జన సందోహం మధ్య ఆనం, విపిఆర్ లు ప్రచార రథం నుండి ముందుకు కదిలారు. ప్రతీ ఒక్కరికీ అభివాదం చేస్తూ తెలుగుదేశంపార్టీకి ఓటు వేయాలని అభ్యర్ధించారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి లేదని అన్నారు. తాను అర్ధిక మంత్రిగా ఉన్నప్పుడే ఆత్మకూరును జిల్లా కేంద్రం తరహాలో అభివృద్ధి చేశానని ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తమను గెలిపించాలని సూచించారు.





# సంక్షేమం నచ్చే మా వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు : ఎమ్మెల్యే మేకపాటి.

## - టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరికలు





ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమపాలన నచ్చి ఇతర పార్టీల్లోని నాయకులు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని, మా పార్టీ నుంచి ప్రలోభాలకు గురై వెళ్లిపోతున్న నాయకులు సైతం తిరిగి మా పార్టీలోకి వచ్చేస్తున్నారని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఆత్మకూరు మండలం పడకండ్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఇటీవల టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ముఖ్యమంత్రి సంక్షేమ పాలన, అభివృద్ధిని చూసి మళ్లీ మన పార్టీ వెంట నడిచేందుకు వచ్చేశారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. పార్టీకి సేవ చేసేందుకు వస్తున్న వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ప్రలోభాలకు గురికావద్దని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని పేర్కొన్నారు. వారి వెంట వైఎస్సార్సీపీ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా 73 ఏళ్ల వృద్ధుడు నామినేషన్



ఉదయగిరి - వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా అత్యంత సామాన్యుడు 73 ఏళ్ల వృద్ధుడు తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు అందజేశారు వింజమూరు మండలం నల్లగొండ గ్రామానికి చెందిన లెక్కల కొండయ్యగా నియోజకవర్గంలోని అన్ని మండల ప్రధాన కేంద్రాలు వద్ద రెవెన్యూ సమస్యల గురించి చేతిలో మైక్ పట్టుకొని స్వచ్ఛందంగా మాట్లాడుతూ అందరికీ సుపరిచితమైన వ్యక్తిగా గుర్తింపు ఉంది ఈయన చివరి రోజు కావడంతో ఆయన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు

# చేరికల ఫోటోలతో సరిపెట్టుకుంటున్న రాజకీయ పార్టీ నేతలు...!!

## గ్రామ నాయకులు చేరితే ఓట్లు వేస్తారా అంటూ ప్రజల విమర్శలు



నెల్లూరు (ప్రభాకర్ మేకల //వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): ప్రత్యర్థి పార్టీల వెన్నులో వణుకు పుట్టించడమే లక్ష్యంగా వ్యూహ ప్రతివ్యూహాలు అమలు చేస్తూ రాజకీయం లో నెగ్గడం కోసం నేతలు అస్త్ర శస్త్రాలు ప్రయోగించడం సహజం. తమ పార్టీ బలం బలంగం నిరూపించడం కోసం పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులు, గ్రామ పెద్దల చేరికలు ప్రధాన అస్త్రంగా వినియోగించడం జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో బలంగా కనిపిస్తుంది . అయితే రాజకీయంగా తమ బలం చూపించుకోవడం కోసం నేతలు కనీస రాజనీతి కోల్పోతున్నారు అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ద్వితీయ శ్రేణి నాయకులు గ్రామ పెద్దలను రాజకీయ పార్టీ లో చేర్పించి ఫోటోలుకు ఫోజు లిస్తే ఓటర్లు అందరు ఓట్లు వేస్తారా అనే విమర్శ పల్లెల్లో వినిపిస్తుంది.పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ జెండాలను మోస్తున్న కేడర్ ను పట్టించు కోకుండా గ్రామాల్లో గుర్తింపే లేని తన జబ్బలు తానే చరుసుకొని గొప్పలు చెప్పుకుంటూ పార్టీ నాయకులుగా చలామణి అవుతు అందివచ్చిన అవకాశం కోసం రోజుకో పార్టీ లు మారే వైట్ కాలర్ల కు కండువాలు కప్పి గ్రామంలో ఓట్లు అన్ని మావే అని భ్రమ కల్పిస్తున్న నాయకులతో గ్రామస్తులలో కొంత నిస్తేజం కనిపిస్తుంది. ఈ క్రమంలో కొందరు గ్రామ నాయకులు గ్రామాల్లో అభాసుపాలవుతున్నారు అనే వాదనలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గం లో వైసీపీ నుండి టిడిపి లోకి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరగడం కూటమి గెలుపు కు బాటలు వేస్తుందని పార్టీ శ్రేణులు భావిస్తున్నట్లు సమాచారం ప్రస్తుత పరిస్థితిలో ఓటర్లు ఎప్పుడో స్థానిక ఎమ్మెల్యే లను మరిచిసిఎం సంక్షేమాన్ని తమ దృష్టిలో ఉంచుకొని వైసీపీ పార్టీ వైపు ఓటర్లు దూసుకువెళ్తున్నారనే విషయం మరిచినట్లు ఉన్నారు.ప్రజల నాడి చూసి పల్లె పరిస్థితిని గమనిస్తే ఆత్మకూరు నియోజకవర్గం లో ఒంటరిగా రాజకీయ ప్రయాణం సాగిస్తున్న వైసీపీ అభ్యర్థి కి ప్రజాబలం పోగవుతున్నట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# సులూరుపేట మున్సిపాలిటీ మన్నారుపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న నెలవాలా విజయశ్రీ:



సూళ్లూరుపేట డివిజన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎంపీ నేలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం. జనసేన. జనతా పార్టీల. ఉమ్మడి అభ్యర్థిగా నెలవల విజయశ్రీ మన్నారు పూలురు గ్రామంలోఇంటింటికి వెళ్లి గతంలో చంద్రబాబు నాయుడు గారు చేసిన పనులనుప్రజలకు వివరిస్తూమేము మా తెలుగుదేశం పార్టీఅధికారంలోకి వస్తే వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్లు పెంచుతాం మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా ఏర్పాటు చేస్తాం ఒక ఇంటికి రెండు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. ప్రజలకు తెలిపారు. బిజెపి జనసేన. తెలుగుదేశం పార్టీలు బలపరిచిన అభ్యర్థులు. తిరుపతి పార్లమెంటు అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్. కమలం గుర్తుకు ఒక ఓటు. సూళ్లూరుపేట అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి నిలవల విజయశ్రీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు పరస వెంకటయ్య గారు. సూళ్లూరుపేట. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రమేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# ఉదయగిరిలో 41 నామినేషన్లు




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ స్వీకరణ పూర్తయినట్లు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ వెల్లడించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ 18వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించినట్లు చెప్పారు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థుల నుంచి 41 సెట్లో నామినేషన్లు అందాయన్నారు 26న నామినేషన్లు పరిశీలన 29ననామినేషన్లు ఉప సంహరణ జరుగుతుందన్నారు

## సీఎం సభకు విజయవంతం చేయాలి

### -ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి బి



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకర్ పేట్ మండల పరిధిలోని 26 వ తారీకు రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల పురస్కరించుకొని శంకర్ పేట్ బాయ్ కాడి పద్మయ్య పంక్షన్ హాల్ వద్ద ఈ నెల 26వ తారీకు సాయంత్రం 4:00 గంటకు జరగనున్న తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభని ఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణంనారాయణఖేడ్ మండల పీర్ల తండ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ రవి ,భిక్కు సింగ్,శ్రీను కుమార్,ఓంకార్,నగమహరజ్,ప్రెంశింగ్,శివరాం,విఠల్,చందూలాల్, మనోహర్,జైపాల్,సంతోష్,విఠల్,వినోద్, వినయ్ కుమార్, కషినత్,గురునాథ్,ప్రభు,రాజు,రావణ,నెహ్రూ,రవినయక్,శ్రీను,అనిల్ సురేష్ శివాజీ,రమేష్, శివరాం ల సుమారు 50 కుటుంబాల సభ్యులకు గురువారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజికావర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్,నారాయణఖేడ్ నియోజీకవర్గా బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,గుత్తి రమేష్ కలరు , దేవీసింగ్ కలరు

# ఖమ్మంలో ఆర్ఆర్ఆర్ జోష్..!





- మంత్రులు తుమ్మల, పొంగులేటి,ఎంపీ రేణుకా చౌదరి తో కలిసి నామినేషన్ కు ర్యాలీగా
- వందలాదిగా కదిలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- మద్దతు తెలిపిన వామపక్షాలు

ఖమ్మం వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ( ఆర్ ఆర్ ఆర్ )నామినేషన్ సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారు అయ్యాక తొలిసారిగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తో కలిసి ఖమ్మం రాగా ఖమ్మం కాంగ్రెస్ శ్రేణుల నుంచి రఘురాం రెడ్డికి కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ ఘన స్వాగతం లభించింది. కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్ కు ఆటో, బైకులతో ప్రదర్శన..నగరంలోని కాల్వొడ్డు నయాబజార్ కళాశాల నుంచి కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రఘు రాం రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, కాంగ్రెస్ శాసన సభ్యులు, కొత్తగూడెం సీ పీ ఐ ఎమ్మెల్యే సాంబశివరావు , సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ తో కలిసి తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ గా వచ్చారు. ద్విచక్రవాహనాలు, ఆటోలు, కార్లలో వందలాదిగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ , జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు , కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ , మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, ముప్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు బీమా ఒచర్ ను అందచేసిన

## ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో శంకరంపెట్ (%ూా%) మండలం టెంకటి గ్రామానికి చెందిన కోణం వీరమణి గారు ఇటీవల మారనిచినందున వారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బీమా పథకం ద్వారా వచ్చిన 5 లక్షల రూపాయల ఒచర్ ను గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా భర్త కోణం శంకర్ గారికి అందజేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ రైతు బీమా పథకం పెద రైతు చనిపోతే వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు.ఔ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూతురు శ్రేయ రెడ్డి,మండల ఎంపీపీ జంగం శ్రీనివాస్, నాయకులు అంజయ్య, రవి,సాయిలు,అంజయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులు ఆకస్మిక తనిఖీ

## చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి



కూసుమంచి – వాస్తవ తెలంగాణ : మండలం లోని అందరూ పత్రికా విలేకరులకు ఈరోజు ది.25.04.2024 న శ్రీయుత గౌరవనీయులు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీయుత ఆర్. సన్యాసయ్య గారు, శ్రీయుత గౌరవనీయులు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శ్రీదేవి గారు ఈ రోజు తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు, దమ్మాయిగూడెం గ్రామపంచాయతిలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేయటం జరిగింది కూలీలను 300 రూ. వరకు వచ్చేవిదంగా కొలతలు ప్రకారం పనిచేసుకోవాలని సూచించారు. చెరువులలో పూడిక తీసిన నల్లరేగడి మట్టిని రైతులు వారి పంట పొలాలకు తొలుకోవాలని కొరినారు పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు మంచినీళ్లు, టెంటు , %ూాూా% మరియు %ఖీఱతీర్ూాఱు% బాక్సు లు పరిశీలించారు అనంతరం డి.ఆర్.డి.ఓ గారు కూలీలకు ఓటు హక్కు వినియోగం మరియు నైతిక ఓటింగ్ పై అవగాహన కల్పించారు . దమ్మాయిగూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనం, నర్సరీ లను పరిశీలించారు అందరు ఉపాధిహామీ పనిని ఉపయోగించుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో యం..పి. ఓ రాజేశ్వరి గారు, ఏ.పి.ఓ నరసింహారావు, ఏ. పి. యం. అలివేలు మంగ, ఇ.సి అరుందతి, టి.ఏ లు మనోహర్ రావు , మోహన్ రావు గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలాజీ,రామలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ సలేహ బేగం, ఉపాధి హామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు



వాస్తవ తెలంగాణ కూసుమంచి :తిరుమలాయపాలెం మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ గారి అమ్మగారైన కొప్పుల ప్రమీల రిటైర్డ్ టీచర్ గారు ఈరోజు మరణించారు సంతాపం తెలియజేస్తూ కుటుంబానికి సానుభూతి తెలియజేసి మృతదేహానికి పూలమాలు వేసి విప్లవ జోహార్ అర్పించిన. మరణ వార్త తెలుసుకొని కుమారులైన కొప్పుల అశోక్ గారిని ఓదార్చిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రేపాకుల శివలింగం మాజీ ఎంపీటీసీ సభ్యులు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిడి హనుమంతరావు, మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు.పులిగుజ్జు వెంకటస్వామి, రాయల రాజా, అంగిరేకుల పిచ్చయ్య, అరుణోదయ డివిజన్ పాలేరు కార్యదర్శి కత్తుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



## 29 వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ నామినేషన్ కార్యక్రమం కి తరలివచ్చిన జనం



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :నేడు చీరాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ నామినేషన్ దాఖలు చేయటకు చీరాల పట్టణం లో స్వచ్ఛందంగా భారీ జనసంద్రోహం తో ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. 29వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం29 వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ నామినేషన్ కార్యక్రమం కి తరలివచ్చిన జనం లో కరణం వెంకటేష్ బాబు కచ్చితంగా చీరాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా గెలిపించు కుంటామని ఆయనకు చీరాల ప్రజలు మరియు వైసీపీ కార్యకర్తలు నాయకులు మద్దతు ఉందని 30,000 వేల మెజారిటీ తో గెలిపించుకుంటామని 29వ వార్డ్ కౌన్సిలర్ బత్తుల అనిల్ కుమార్ స్పష్టం చేసారు.

## తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడు కు అడుగడుగున నీరాజనం పలుకుతున్న నియోజకవర్గ ప్రజలు.



ఘన స్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్లు.

ఆలూరు ఏప్రిల్ 25 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆలూరు మండలం పరిధిలోని కమ్మరిచేడు తదితర గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. కమ్మరిచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి దేవేంద్రప్ప చంద్రారెడ్డి మధుసూదన్ కుమార్ దళిత లీడర్లు డీలర్ అల్లప్ప మాల అంజి ఇంజన్ సేఫ్ షాప్ దుప్పటి బజారప్ప మరియు ఇతర టిడిపి నాయకులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున పూలమాలలతో ఆయనను సత్కరించారు . అనంతరం ఆయన గ్రామములో ఓటర్లను ఇంటింటికి వెళ్లి తమ పార్టీ వీధి విధానాలను తెలియజేస్తూ ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమంటూ ఆయన ప్రజలకు వివరిస్తూ తిరిగారు. ఆరు గ్యారెంటీలను ఆయన ప్రజలకు తెలియజేస్తూ మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చాను మీరు నన్ను ఆదరించండి మిమ్ములను ఆదుకునే బాధ్యత నాది మీ గ్రామాలను అభివృద్ధి చేసి మరొకసారి మీ ముందుకు వచ్చి మిమ్ములను ఓటు అడుగు బాధ్యత నాకు కల్పించండి అని ఆయన ఓటర్లకు విన్నవించారు. అదేవిధంగా అదేవిధంగా రైతులకు సాగునీరు ప్రజలకు తాగునీరు కొరత లేకుండా అందించి మన నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన అన్నారు. ఏ ఏ గ్రామాలలో ఏ సమస్యలు ఉన్నాయో నాకు బాగా తెలుసు ఆ సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధికి నా శాయశక్తుల కృషి చేసి అభివృద్ధి చేస్తానని ఆయన ప్రజలకు మాట ఇచ్చారు. కావున మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు రెండు సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లను వేసి వేయించి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆయన ఓటర్ మహాశయులకు మరొకసారి నమస్కరిస్తూ విన్నవించారు. జనసేన ఆలూరు నియోజకవర్గం కన్వీనర్ తెర్నేకల్ వెంకప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు. అదేవిధంగా గూళ్యం గ్రామానికి చెందిన వైసిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లింగమల్లప్ప, మరియు వారి అనుచరులు దాదాపు 20 కుటుంబాల ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాలు వేసుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కమ్మరిచేడు గ్రామ టిడిపి నాయకులు ఆలూరు మండల వివిధ గ్రామాల ఆయా గ్రామాల టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తాలూకా స్థాయిలో ప్రస్తుతం వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు అలాగే నందమూరి నారా అభిమానులు బివిజి అభిమానులు అలాగే ఐ.టి.డి.పి, టిఎన్టియుసి, టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత టీం సభ్యులు అందరూ భారీ ఎత్తున హాజరై ఓటర్లను ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు.

## వెలిమినేడులో సీపీఎం ప్రచారం



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ :లిచిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి ప్రచారం నిర్వహించారు. 27న గ్రామానికి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ వస్తారని ఇంటింటికి తిరిగి తెలియచేశారు.

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజా సమస్యలు తెలిసిన ఏకైక అభ్యర్థి కామ్రేడ్ జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాజీ ఎంపీటీసీ దేశ బోయిన సరస్వతి గ్రామ కార్యదర్శి పంది నరేష్ నాయకులు ఆరూరి షెంబయ్య దేశ బోయిన నరసింహ ఆరూరి నరసింహ, నాగమణి, వసంత, లక్ష్మి, చంద్రకళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృధి చేసి చూపిస్తా : ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి







రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలంలోని బోగారం, వెల్లంకి, ఇంద్రపాలనగరం, సిరిపురం గ్రామాల్లో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి చామల మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృధి చేసి చూపిస్తాన్నారు. రామన్నపేట లో మీ ర్యాలీని చూస్తే నాకు గుండె ధైర్యం పెరిగిందని,నాకు టికెట్ డిక్లేర్ ఐన 20 రోజుల నుండి నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ అని మండు టెండని సైతం లెక్కచేయకుండా కదం తొక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచినట్టేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.....నియోజకవర్గ ప్రజలు మెజార్టి ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం అని,నకిరేకల్ లో ఒక గుంట నక్క పార్టీకి మోసం చేసి పోయింది... గుంట నక్క పోతే ఒక పులిని తెచ్చుకున్నాం అని ,అన్నం పెట్టిన వారికి సున్నం పెట్టిన వ్యక్తి అతను అని అన్నారు. 10 సంవత్సరాల్లో కెసిఆర్ ఆయన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చు కుండు తప్పా విద్యార్థులకు ఒక్క ఉద్యోగం సక్కగ ఇవ్వలేదు అని అన్ని పేపర్ లీకులులేనని,నేను 2009లో ఎంపీగా ఉన్నప్పుడు పిలాయి పల్లి కాల్వను ఏపీ లింగోటం చెరువు వరకు నిర్మాణం చేశాను అని అన్నారు.రామన్నపేట మండలంలో ప్రతి ఎకరానికి నీరు పారేలా ప్రణాళిక తెస్తాం అన్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రామన్నపేట యం.పి.పి పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి-జగన్ మెహన్, మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, కునూరి సాయికుమార్ గౌడ్, పూస బాలకృష్ణ, మందడి రవీందర్ రెడ్డి, జెల్లా వెంకటేశం, జినుకుల ప్రభాకర్, గుత్తా నర్సింహారెడ్డి,ఎండి రెహాన్,మందడి ఉదయ్ రెడ్డి,నంద్యాల బిక్షం రెడ్డి, కొండ బుచ్చిబాబు గౌడ్,వేమేడి రవిచంద్ర,తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి,ఎండి జెమురుద్దీన్,గాదె శోభారాణి,వనం చంద్రశేఖర్,రాయిని రమేష్, అకవరపు మధుబాబు,ఎర్ర శేఖర్, బత్తుల నవిన్ ,గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కక్కిరేణి విజయ్,గోగు సత్తయ్య,సాల్వేర్ లింగం ,నోముల ప్రవీణ్, పలుగుల మల్లేశం, కొండ శేఖర్ గౌడ్,ఏటెల్లి పరమేష్, మోటే రమేష్, చుక్క శివకుమార్,పల్లపు రవి, గొలుసుల ప్రసాద్, నరాపాక అశోక్, చల్ల బుక్షం యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గం టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య కోలాహలంలో నామినేషన్



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చీరాల ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలకొండయ్య ఎన్నికల నామినేషన్ ర్యాలీ గురువారం చీరాల నియోజకవర్గం లో కోలాహలం గా సాగింది. హస్తిన పురం నుంచి ప్రాంభమైన ర్యాలీ సల్మాన్ సెంటర్ ముంతవారి సెంటర్ గడియారస్తంభం మీదగా ఆర్ ఓ ఆఫీస్ కు నామినేషన్ కి కొండయ్య వెళ్లారు. టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ యువ సినీ హీరో నిఖిల్ ర్యాలీ లో ప్రతేక అఖర్షణ గా నిలిచారు. అఖిల్ మాట్లాడుతూ మన నాయకుడు ఎం ఎం కొండయ్యను గెలిపించుకొని చీరాల అభివృద్ధి చేయించుకుందామని టీడీపీ పార్టీ నాయకులులో, కార్యకర్తలో ఉత్సాహం నింపినారు ,రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు తోనే అని స్పష్టం చేశారు. టీడీపీ జనసేన బిజెపి శ్రేణుల తో పాటుగా భారీగా ప్రజలు రావటం తో ప్రధాన రహదారులు కిక్కిరిసి పోయాయి. చీరాల నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాల కొండయ్య మాట్లాడుతూ చీరాల అంటే టీడీపీ మరో జెండా ఉండదు అని మరో పార్టీ జెండా ఉండకుండా చేస్తాను అని స్పష్టం చేశారు. చీరాల ప్రజలు సైకిల్ గుర్తు పై ఓటు వేసి అత్యధికముగా మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో కచ్చితంగా టీడీపీ గవర్నమెంట్





స్థాపిస్తుంది. చీరాల అభివృద్ధి కూడా బాగా చేస్తాను అని స్పష్టం చేశారు. ఎం ఎం కొండయ్య విజయం సాధించాలని ఆశిస్తూ చీరాల మసీదు నందు ప్రత్యేక నమాజ్ నిర్వహించి రక్షణ రేకులు వారి చేతికి కట్టిన ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ బాబు ఈ సందర్భంగా సయ్యద్ బాబు మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో ఓటమి అభ్యర్థి ఎం ఎం కొండయ్యను ఘన విజయం సాధించాలని కోరుకుంటూ మౌజమ్ చే ప్రత్యేక నమాజ్ చేయించి రక్షణ రేకులు వారికి కట్టడం జరిగింది ఎం ఎం కొండయ్య అధిక మెజారిటీతో గెలవాలని ఏ సైతాన్ కూడా ఆయన దారికి రాకూడదని అల్లాను ప్రార్థిస్తున్నామని అన్నారు. అదేవిధంగా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్ మరియు గిరిజన, దళిత నాయకులందరూ కలిసి శాలువా, పుష్పా గుచ్చంతో సంబంధించిన జరిగింది వచ్చే నెల 13వ జరగబోయే ఎన్నికల్లో చీరాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎం కొండయ్య, ఎంపీ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ లకు ఓటు వేసి నారా చంద్రబాబు నాయుడు సీఎం గా చేసుకుని, యానాది కార్పొరేషన్ ను అభివృద్ధిని, ఇల్లు, ఇళ్ల స్థలాలను, ఇతర పథకాలను ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇతర పదవుల లాంటివి, రాజధాని నిర్మాణం, ఎస్టి లకు నిధులు , గిరిజనులకు అభివృద్ధి జరుగును కాబట్టి ఎమ్మెల్యే గా కొండయ్య ను గెలిపించుకుందాం. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అతి భారీ మొత్తంలో అభిమానులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం రైతు బిడ్డను నన్ను కాపాడుకోండి ఖమ్మం బిఆర్ పార్టీ అభ్యర్థి నామ

# - రైతు బిడ్డను కాపాడుకోవాలి





**కూసుమంచి వాస్తవ తెలంగాణ :- జిల్లా రైతు బిడ్డ కావాలో... గడి దొర కావాలో తేల్చుకోండి బీఆర్ఎస్ కూసుమంచి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, తాతా మధ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

వాస్తవ తెలంగాణ - పాలేరు, ఏప్రిల్ 25 : కన్నతల్లి అంటే నాకు ఎంత ఇష్టమో ఖమ్మం జిల్లా ప్రజలు కూడా అంతే ఇష్టము..ఈ జిల్లాలో పుట్టిన రైతు బిడ్డను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపైనా ఉందని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. కూసుమంచి మండలం పాలేరు బీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన కూసుమంచి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో నామ మాట్లాడారు. ప్రతి ఒక్క కార్యకర్త ఇంటికి తిరిగి ఓటర్లను కలిసి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి , తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదలను, బడుగు బలహీన వర్గాలకు వర్గాల వారిని తమ ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని , ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం నేర్పాలని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలను, ప్రాజెక్టులు, నిధులు , హక్కులను కాపాడాలంటే బీఆర్ ఎస్ ఎంపీ లను గెలిపించి పార్లమెంట్ కు పంపాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని, ఈసారి అటువంటి పరిస్థితి లేకుండా అందరు సమైక్యంగా ముందుకు కదిలి తన విజయానికి కష్టపడాలని చెప్పారు .కార్యకర్తల పైన కేసులు పెడితే ఖబర్దార్ అన్నారు.ఎన్ని కష్టాలైనా కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకుంటాం.. భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటలను పరిశీలించి, రైతుకు భరోసా కల్పించామన్నారు.రైతు , పేదల వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు . పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేయడానికి స్థానిక నాయకులే కరువయ్యారని అన్నారు. ముగ్గురు మంత్రులు ఉన్నా హైదరాబాద్ లో కూర్చున్న వ్యక్తి ని గడి నుంచి ఖమ్మం తీసుకువచ్చి పోటీ చేయిస్తున్నారని తెలిపారు .ప్రజల్లో ఉంటూ ప్రజలకు అండగా ఉంటూ రాజకీయాలు చేస్తున్న రైతు బిడ్డ నామా నాగేశ్వరరావు కావాలో , గడి దొర కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. 1996లోనే తన తండ్రి పేరుతో ట్రస్ట్ పెట్టి ప్రజల దాహార్తిని తీర్చారని చెప్పారు .తెలంగాణ బిల్లు పార్లమెంటులో పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన నాయకుడు నామ అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు .నిధులు, ప్రాజెక్టులు ఇతర సమస్యలపై పార్లమెంట్ సాక్షిగా ఎన్నోసార్లు తన గళాన్ని న్ని వినిపించారని తెలిపారు. తెలంగాణ హక్కులు కాపాడాలంటే నామ లాంటి నాయకుడు పార్లమెంటులో ఉండాలని చెప్పారు.అత్యధిక హాజరు శాతం ఉన్న ఎంపీగా నామ గుర్తింపు పొందటం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని అన్నారు. గత 30 ఏళ్లుగా మీలో ఒకడిగా ఉంటూ మీతో కలిసి ఉండే నామ కావాలా ఎక్కడో ఉన్న తెచ్చుకున్న గడియ దొర కావాలో తేల్చుకోవాలని చెప్పారు .రైతు బిడ్డ కావాలో గడియ దొరకావాలో పల్లె ప్రజలు నిర్ణయించుకొని నామాకు ఓటేయాలని పిలుపునిచ్చారు . రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామా నాగేశ్వరరావు తెలంగాణ బాహుబలిని అన్నారు. నామ లాంటి నాయకుడు పార్లమెంట్ లోనే ఉండాలని తెలిపారు .రైతు బిడ్డ కావడం వల్లనే రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై కొట్లాడి వాటిని వెనక్కు తీసుకునేలా చేశారని గుర్తు చేశారు .నామ రెండు లక్షల మెజారిటీతో గెలవ బోతున్నారని అన్నారు.కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సీరియస్ గా పని చేయకపోవడం, మరికొన్ని కారణాల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందని తెలిపారు. ఈ సారి అలా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త సీరియస్ గా దృష్టి పెట్టి ఇంటింటికి తిరిగి నామ విజయానికి కృషి చేయాలని కోరారు .నామాను గెలిపిస్తేనే మరింత బలంగా ఉండ గలుగుతాం అని తెలిపారు .ఇప్పుడు ఏర్పడిన దోషం పోవాలంటే నామను గెలిపించడం ద్వారానే అది సాధ్యం అవుతుందని అన్నారు. ఏ ఊరు కా ఊరు ఖచ్చితంగా ఇంటికి వెళ్లి పని చేసి , జరిగిన నష్టం పూడ్చాలని పేర్కొన్నారు. వేముల వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపిపి బాణోత్ శ్రీనివాస్ నాయక్ , బెల్లం వేణుగోపాల్, మండల పార్టీ కార్యదర్శి ఆసీఫ్ పాషా,రామిరెడ్డి, చంద్రారెడ్డి, చాట్ల పరుశురాం, మలీదు వెంకన్న, రామచంద్రనాయక్, ఉన్నం బ్రహ్మయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి చట్టం పరిరక్షణకై జహాంగిర్ ను గెలిపించండి.జల్లల పెంటయ్య



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : ఉపాధి హామి చట్టం పరిరక్షణ కోసం సిపియం పార్లమెంటు అభ్యర్థి యండి జహాంగిర్ ను అధిక మేజారిటితో గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లల పెంటయ్య అన్నారు. కొమ్మాయిగూడం గ్రామంలో సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ గెలుపు కోసం ఉపాధి కార్మికులతో మాట్లాడుతూ సిపియం చొరవతో ఉపాధి హామి చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చింది. గ్రామీణ పేదలకు ఉపాధిమార్గంగా ఉన్న పతకానికి సిపియం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీల పరిరక్షణ కోసం వారి సమస్యలు చట్ట సభల్లో వినిపించేందుకు సిపియం అభ్యర్థి యండి జహాంగిర్ ను గెలిపించాలన్నారు.కమ్యూనిస్టులు అనునిత్యం పేదల పక్షాన పోరాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల నాయకులు కందుల హనుమంతు,కల్లూర నగేష్, గొరిగె సోములు, ఎర్ర సుమలత, శానగొండ వెంకటేశ్వర్లు, రవిందర్,నాగయ్య,కాటమయ్య, ఆమద ఆంజనేయులు,గంజి అశోక్,టి.మల్లయ్య,ఆకిటిబు మల్లేశం, శ్రీను, రాము, సోమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలిపిద్దాం



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి లోని ఆరు డివిజన్ లకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 15 రోజులు ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ 15 రోజులు నా గురించి, పార్టీ కొర్రకై కష్టపడి పనిచేస్తే 5 ఏండ్లు మీకు అందుబాటులో ఉండి పనిచేస్తానని తెలిపారు. అనంతరం ఆనంద్ బాగ్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతిష్ కుమార్, గుండా నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, సీ ల్ యాదగిరి, నాగేందర్ గౌడ్, కొండ గౌడ్, జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, ఉమేష్ సింగ్, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సంతోష్ రాందాస్, సత్యమూర్తి, సనాది శంకర్, కన్నెమల నాగరాజు, సంజయ్, ఫారూక్, ఫరీద్, మంద భాస్కర్, చందు, శారదా, పుష్పలత, కనక లక్ష్మి, సుజాత, సురేష్ సింగ్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, అశోక్ కుమార్, కన్నా, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# యాష్కి అనసూయకు సీఎం రేవంత్ రెడ్డి నివాళి






ఎల్బీనగర్, ఏప్రిల్ 25,వాస్తవ తెలంగాణ న్యూస్: పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ తల్లి యాష్కి అనసూయ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. యాష్కి అనసూయ దశదినకర్మ సందర్భంగా గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ లోని మధుయాష్కి గౌడ్ నివాసంలో అనసూయ చిత్రపటానికి సీఎం రేవంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మధుయాష్కి గౌడ్ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ తాత నిర్మించిన పురాతన పెంకుటిల్లుని ఈ సందర్భంగా సీఎం ఆసక్తిగా పరిశీలించారు. యాష్కి అనసూయకు నివాళులు అర్పించిన వారిలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వట్టికూటి రామారావు గౌడ్



**కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్: 25: వాస్తవ తెలంగాణ : న్యూస్: ఓయూ జేఏసీ నేత, జైగౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ మాట్లాడుతూ మతతత్వ బిజెపి పార్టీ విధానాల వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. దాన్ని రక్షించాల్సిన బాధ్యత బడుగు బలహీనవర్గాలు, ప్రజాస్వామ్యవాదులు, కుల సంఘాలపై ఉందన్నారు. అందరూ మద్దతుగా నిలిచి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురావాలని కోరారు. పార్టీకి అండగా నిలబడి రాహుల్ గాంధీ నాయకత్వాన మతతత్వ శక్తుల్ని తరిమికొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. భారతదేశానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయటమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విదానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి కృషి చేస్తానని అన్నారు. తన చేరికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ కవిలవాయి దిలీప్ కుమార్, పీసీసీ కార్యదర్శి మాదు సత్యం గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు

# మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు 138మే డే జరిపి



కూనుమంచి - వాస్తవ తెలంగాణ :నేలకొండపల్లిమోడీ ప్రభుత్వం కార్మిక, రైతు,విధానాలకు వ్యతిరేకంగా 138 వ మేడే జరుపండి -%×ఖీఖ % భారత కార్మిక సంఘాల సమాఖ్య.. ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొనిలి మాట్లాడుతూ కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాల్లో, 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చివేసి మిగతా 15 చట్టాలను అడ్రస్ లేకుండాచేశారు. ఈ4లేబర్ కోడ్ లను కార్మిక సమ్మె పై అనేక ఆంక్షలులిమరియు 8 గంటలకన్నా అధిక గంటలు పని చేయించుకోవచ్చనే నిబంధన, ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వంటి కార్మిక వ్యతిరేక విధానాలను ఈ నాలుగు లేబర్ కోడ్స్ పొందుపరిచారు. 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని చేయొచ్చనే నిబంధనతీసుకొచ్చిన తర్వాత అడ్డు అదుపు లేకుండా కార్మిక వర్గాన్ని దోచుకోవడానికి అవకాశం . 8 గంటల పని దినమునిబంధన ఉన్ననాడు కూడా యాజమాన్యం అధిక గంటలు పని చేయించిన చరిత్ర ఉంది. సెలవులకు కూడా నోచుకోని దయనీయ స్థితి కార్మిక వర్గానికి ఏర్పడబోతుందన్నారు. ఒకపక్క రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి భూమి నుండి రైతుని వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు భవిష్యత్తులో రైతుని మ్యూజియంలో చూసే పరిస్థితి రాబోతుందని ఆవేదన వ్యక్తంచేశారు138,వ మేడే కార్మిక వర్గానికి చరిత్ర కలిగిననెల ఆనెలలోనే పార్లమెంట్ ఎన్నికలు వస్తా ఉన్నాయి.కార్మిక వర్గం హక్కులు పనిగంటలు చట్ట సవరణలు దృష్టిలో పెట్టుకొనిమేలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి అవుల అశోక్, ఎలదండి బాబు, జిల్లా నాయకులు సి వై పుల్లయ్య, పి రామదాస్, గోస్. పుల్లయ్య, కే. పుల్లారావు, పి. వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మండలాన్ని అభివృద్ధి చేస్తా టిడిపిని గెలిపించండి: - ఆనం












**విధ్వంస పాలనే వైసిపి ప్రభుత్వం పని :ఆనం రామనారాయణ రెడ్డి**
**ఏఎస్ పేటలో వేమిరెడ్డి ఆనంల ఎన్నికల ప్రచారం**

ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా విధ్వంస పాలనతోనే వైసిపి ప్రభుత్వం పరిపాలన సాగించారనిమాజీ మంత్రి వెంకటగిరి ఎమ్మెల్యే ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన ఏఎస్ పేట గండువారిపల్లి అనుమసముద్రం గ్రామాల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనం రామనారాయణ రెడ్డికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు భారీ యజమాలతో పలు సెంటర్లలోఘన స్వాగతం పలికారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆత్మకూరుటిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ఆ పాలన ను అంతమొందించాలని ప్రజలను కోరారు వైయస్సార్ పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా ఉన్న విజయ్ సాయి రెడ్డి16 మాసాలు జైలుకెళ్ళి బయటికి వచ్చి విషపూరిత మద్యాన్ని తయారుచేసే కంపెనీలు పెట్టి డబ్బులు దోచుకునే వ్యక్తి ఒకరని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రోడ్లు వేయకుండానే ప్రజాధనాన్ని దోచుకుని టోల్ వసూలు చేసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేసులు సైతం పెట్టించుకున్న వ్యక్తి ఒకరని ఎద్దేవా చేశారు టిడిపి పార్టీ తరఫున ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఅన్ని ప్రాంతాల్లోని గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాల మంచి కోరే వ్యక్తి అని తెలిపారు తాను ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆత్మకూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు తనను గెలిపించుకుంటే ఒక సేవకుడిగా పని చేస్తానని ఒక అవకాశం కల్పించాలని కోరారు ఏ ఎస్ పేట మండలంలో తను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మోడల్ పాఠశాల కేజీబీవీ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అలాగే సోమశిల ఉత్తర కాలువ ను పొడిగించి అనేక గ్రామాలకు జలాలను అందించడం జరిగిందని తెలిపారు ఇంకా కొన్ని గ్రామాలకు రావాల్సి ఉందని వాటిని కూడా చేపడతామని తెలిపారు ఏ ఎస్ పేట నగర కన్ సెంటర్ నుండి ఆనకట్ట వరకు రోడ్డు విస్తరణ పనులు అంటూ ప్రస్తుత ఎమ్మెల్యే మేకపాటి విధ్వంసం చేశారే తప్ప ఏ అభివృద్ధి పనులు చేయలేదని పేర్కొన్నారు అలాగే మండలంలో రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు పదేళ్ల క్రితం చేసిన పనులు తప్ప మరి ఏమీ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే ఆరు సూత్రాల ప్రణాళిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలిపారు యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని నిరుద్యోగ భృతి కింద మూడు వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున ఒక్కరు ఉన్న ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్న అందజేయడం జరుగుతుందన్నారు ప్రతి రైతుకి ఏటా 20 వేల రూపాయలు రైతు భరోసా ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు దీపం ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు కల్పిస్తామని తెలిపారు అలాగే ఆడబిడ్డ నిధి ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకి నెలకు 1500 రూపాయల చొప్పున అందజేయడం జరుగుతుందని తెలిపారు మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు సౌకర్యం టిడిపి ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు అయితే వైసీపీ ప్రభుత్వం అమ్మబడి ద్వారా 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే కేవలం కుటుంబంలో చదువుకునే ఒక్కరికి మాత్రమే 13 వేల రూపాయలు మాత్రమే ఇచ్చిమోసగించారని తెలిపారు అలాగే రైతు భరోసా లోను ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు అలాగే టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే 4000 రూపాయల పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ( తనను) సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఒక్క అవకాశం కల్పించాలని సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను మెట్ట ప్రాంతాల్లో ఇప్పటికే ఎన్నో జనరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తనను ఆనం రామనారాయణరెడ్డిలను గెలిపించుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానిధులతో జిల్లాను అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తామని పేర్కొన్నారు అలాగే ఏఎస్ పేటలో ఎంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దర్గా ఉందని ఈ దర్గాను పర్యాటక కేంద్రంగా చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు నియోజకవర్గంలో మేకపాటి కుటుంబం గత పది 10 సంవత్సరాలుగా ఏమీ చేయలేదని ఎద్దేవా చేశారుఏఎస్ పేట అనుమ సముద్రం గండువారిపల్లి గ్రామాల్లోని నాయకుల ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో తాళ్లూరు గిరినాయుడుకాటంరెడ్డి రవీంద్రారెడ్డి ఏ ఎస్ పేట మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడుకాటంరెడ్డి నరసింహారెడ్డి మండల టిడిపినాయకులు నంది వివేకానందారెడ్డి ఏ ఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాష మాజీ ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఖాజా మియా నీలం గోవిందయ్య షేక్ ఖాదర్ బాషా పులిమి సుధాకర్ రెడ్డి ఇంకా వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సత్యభామ నుంచి కాజల్, నవీన్ చంద్ర కల్లారా సాంగ్



అందం, అభినయంతో కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది టాలీవుడ్ కలువ కళ్ల భామ కాజల్ అగర్వాల్ . గ్లామరస్ పాత్రలతో అదరగొట్టిన కాజల్ ఇప్పుడు సత్యభామగా ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోన్న విషయం తెలిసిందే. గా తెరకెక్కుతున్న సత్యభామ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్.. నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.మేకర్స్ ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కల్లారా సాంగ్‌ను లాంఛ్ చేశారు. నవీన్‌చంద్ర, కాజల్ జర్నీతో సాగే ఈ పాటను శ్రేయాఘోషల్ పాడింది. శ్రేయాఘోషల్ మృదువైన వాయిస్‌తో సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేయడం పక్కా అని తెలిసిపోతుంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని సుమన్ చిక్కాలా డైరెక్ట్ చేస్తున్నాడు.మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేస్తూ.. సినిమాను మే 17న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రాన్ని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు. కాజల్ భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. కాజల్ అగర్వాల్ ప్రస్తుతం శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2తోపాటు హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850